


# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

గురువారం | 14 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9




# ఓటమి తప్పదనే జమిలీ డ్రామాలు



- కాంగ్రెస్‌వి దొంగ డిక్లరేషన్‌లు
- ట్రిక్కులెన్ని చేసిన కేసీఆర్‌దే హ్యాట్రిక్
- ఉత్తర తెలంగాణలోనే మా అడ్డా కెప్టెన్ ఇల్లు
- బీజేపీవి నల్లా చట్టాలు..మావి నల్లాల నీళ్లు
- తిట్లు వాళ్లవి కిట్లు మావి
- సతీశ్ మెజారిటీ లక్ష దాటాలి
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హుస్నాబాద్, సెప్టెంబర్ 13,(మనం న్యూస్): బీజేపీకి ఓటమి తప్పదనే జమిలీ డ్రామాలు చేస్తుందని..తెలంగాణలో ఈ డ్రామాలు నడవవని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ శివారులో శుభం గార్డెన్ వద్ద ఎన్నికల సన్నాహక సమావేశాన్ని బుధవారం ఎమ్మెల్యే సతీశ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హజరై మిగతా 2లో..

గ్రామీణార్థిక వ్యవస్థ బలోపేతానికి

## ప్రభుత్వం కృషి

- సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కావడం మీ అదృష్టం
- కులవృత్తులకు ప్రభుత్వం ప్రోత్సాహం
- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

9 లో



# రైలొచ్చేసిందోచ్....

## ముందస్తు ట్రయల్ రన్ సక్సెస్

## సంతోషంలో సిద్దిపేట జనం

సిద్దిపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధి: రైలు కూత.. సిద్దిపేట జనం దశాబ్ధాలుగా కలలుగంటున్న స్వప్నం. రైలులో వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే ఖాజీపేట, హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి... మాకూ రైలుంటే బాగుండేది... అన్న కోరిక గత కొంత కాలం క్రితం వరకు ఆయా పార్టీల ఎన్నికల వాగ్ధానం మాత్రమే. దశాబ్ధాలుగా అందని ద్రాక్షలా ఊరించిన రైలు కూత ఎట్టకేలకు వినిపించింది. ఈనెల 15వ తేదీన అఫీషియల్‌గా రైల్వే రన్‌కు వడివడిగా అడుగులు పడుతున్న తరుణంలో బుధవారంనాడు ముందస్తు ట్రయల్ రన్ కోసం 120 కి.మీ.ల జెట్ స్పీడ్‌తో రైలు పట్టాలపై దూసుకొచ్చింది. రైలు కూత వినిపించనుందన్న ముందస్తు సమాచారంతో సిద్దిపేట పట్టణంలోని జనమంతా సుదీర్ఘ దశాబ్ధాల స్వప్నం సాకారమవుతుండడంతో పెద్ద సంఖ్యలో నర్సాపూర్ రైల్వే స్టేషన్ వద్ద దూసుకువచ్చిన మిగతా 2లో..



# ఓటమి తప్పదనే జమిలీ డ్రామాలు



మొదటి పేజీ తరువాయి..

ప్రసంగించారు రాష్ట్రంలో ఏవరిని అడిగిన సీఎం కేసీఆర్‌దే హ్యాట్రిక్ అంటున్నారని ఆయన తెలిపారు. కార్యకర్తల సమావేశానికి వచ్చిన మందిని చూస్తే ఎమ్మెల్యే సతీశ్ హ్యాట్రిక్ గెలుపు ఖాయం అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉంటేనే హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులు ఆగకుండా ముందుకు పోతాయన్నారు. పది ఏండ్లలో తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌వి దొంగ డిక్లరేషన్‌లు అంటూ ఆయన విమర్శించారు. 50 ఏండ్ల పాలనలో రూ.2 వేలు పెన్షన్ ఇచ్చారా, కళ్యాణలక్ష్మీ, మిషన్ భగీరథ మంచినీళ్లు ఇచ్చారా అంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓట్లు అడుగుతుందన్నారు. పనికి రాని డిక్లరేషన్లు కర్ణాటకలో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేక చతికిలపడ్డారన్నారు. 2009 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీనైన కాంగ్రెస్ అమలు చేసిందా అంటూ ఆయన సవాలు విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు తాగునీటికి గోస పడేవారని ఎమ్మెల్యే వస్తుండంటే బిందెలు అడ్డం పెట్టి ప్రజలు ధర్నా చేసేవారన్నారు. చీప్ ట్రిక్కులకు మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పూటకో డిక్లరేషన్ చేస్తున్నా.. ప్రజలు మాత్రం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించేందుకు సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకున్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన అన్ని హామీలను అమలు పరిచాడని ఇవ్వని హామీలను కూడా మిషన్ భగీరథ పథకం తీసుకువచ్చాడని అన్నారు. కరోనా వచ్చినా కేంద్రం ప్రభుత్వం తిప్పలు పెట్టినా కేసీఆర్ రైతు రుణమాఫీ చేసిండు అని ఆయన గుర్తు చేసారు. గులాబీ సైనికులు ప్రతి ఇంటికి వెళ్లి వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణ ప్రజలను ఓట్లు అడగండి అన్నారు. బీజేపీ ఇండియా, పాకిస్థాన్ యుద్ధం అంటూ, హిందూ, ముస్లీంలకు లొల్లి పెట్టించి ఓట్లు దండుకునేందుకు యత్నిస్తుందన్నారు. నల్లాలు ఇచ్చింది కేసీఆర్ అయితే నల్లా చట్టాలు తీసుకొచ్చి రైతులను ఆగం చేసింది మోడీ అన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఒక్కటైనా ఉందా అన్నారు. బీజేపీ మంత్రి వడ్లు కొనమంటే యాసంగిలో నూకలు వస్తాయి తెలంగాణ ప్రజలనే నూకలు తినమని మాట్లాడారని ఆయన గుర్తు చేసారు. ఇపుడు బీజేపీ పార్టీకి తెలంగాణలోనే నూకలు చెల్లినయ్ అన్నారు. రైతు బంధు కింద రూ.72 వేల కోట్లు రైతుల అకౌంట్‌లో వేసామన్నారు. రూ.60 వేల కోట్లతో రైతులకు ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామని ఆయన తెలిపారు. హుస్నాబాద్‌లో గత పాలకులు కడుపులు నింపుకునే పనిలో ఉన్నారు కాబట్టి అభివృద్ధి జరగలేదన్నారు. పేదల కడుపు నింపే నాయకుడు సతీశ్ ఉన్నాడు కాబట్టి హుస్నాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. హుస్నాబాద్‌కు ఆర్డీవో కార్యాలయం తీసుకువచ్చింది ఎమ్మెల్యే సతీశ్ అని అన్నారు. హుస్నాబాద్ అభివృద్ధి జరగాలంటే అది కేవలం ఎమ్మెల్యే సతీశ్‌బాబుతోనే సాధ్యమవుతుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులు 99 శాతం పూర్తి అయ్యాయి అని ఏనుగు వెళ్లి తోక మందం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పిల్ల కాలువలు మాత్రమే మిగిలి ఉన్నాయని వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించుకొని లక్ష మందితో మళ్ళీ సభ పెట్టుకుందామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తిట్లలో పోటీ పడుతున్నాయి అని కేసీఆర్ మాత్రం కిట్‌లు పంచడంలో పోటీ పడుతున్నామని ఆయన తెలిపారు. ఇంటి ముందు అభివృద్ధి, కంటి ముందు అభ్యర్థి ఉన్నాడు కాబట్టి ఎమ్మెల్యే సతీశ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఆనంతరం ఆయా పార్టీల నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి హరీశ్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజా శర్మ, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, పన్యాల భూపతిరెడ్డి, హన్మకొండ జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్ పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మీ, కొక్కుల కీర్తి, కొత్త వినీత, జడ్పీటీసీలు భూక్య మంగ, గీకురు రవీందర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.



### ఎమ్మెల్యే అంటే సతీశ్ బాబులా ఉండాలి
### – మంత్రి హరీశ్‌రావు

ఎమ్మెల్యే అంటే హుస్నాబాద్ సతీశ్ బాబులా ఉండాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ రోజు తెలంగాణ వచ్చింది మంత్రులు అయ్యాం కానీ ఏమి లేని నాడు 2001 లో గులాబీ జెండా పుట్టిన నాడు టీఆర్ఎస్ వాళ్ళతో మాట్లాడలన్నా వారికి అన్నం పెట్టాలన్నా ఎక్కడ పోలీసు వాళ్లు వస్తారని అందరూ భయపడేవారని ఆయన గుర్తు చేసారు. ఉద్యమ సమయంలో ఉత్తర తెలంగాణలో మా అడ్డ అంటే కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఇల్లు అన్నారు. కేసీఆర్ ఎప్పుడూ వరంగల్‌కు వెళ్లినా నేడు ముఖ్యమంత్రిగా వెళ్లినా కేసీఆర్ కారు నేరుగా వెళ్లి ఆగేది ఎక్కడ అంటే కెప్టెన్ ఇంటి వద్దనే అన్నారు. ఆనాడు ఉద్యమంలో పరకాల, స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలు వచ్చినా..ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నా సందర్భంలో మేము ఎన్ని సార్లు వెళ్లినా మమ్మల్ని ఆదరించి అన్నం పెట్టి ఆతిథ్యం ఇచ్చిన గొప్ప ఇల్లు కెప్టెన్ ఇల్లు అంటూ ఆయన కొనియాడారు. తెలంగాణ వస్తదో రాదో అని తెలియని నాడు తెలంగాణ కోసం గట్టిగా నిలబడిన కుటుంబం కెప్టెన్, సతీశ్ కుటుంబం అన్నారు. కెప్టెన్‌తో పాటు నేను కూడా వైయస్‌ఆర్‌తో కేబినేట్‌లో మంత్రిగా పని చేసాను అన్నారు. ఆరోజు తెలంగాణ ఇస్తాం అంటేనే కేబినెట్లో చేరాం అన్నారు. కానీ ఢిల్లీ నుండి కేసీఆర్ ఫోన్ చేసిన వెంటనే అరగంటలో కెప్టెన్‌తో పాటు ఆనాడు మంత్రి వర్గంలో ఉన్న మేము అప్పటికప్పుడు రాజీనామ చేసాం అన్నారు. సతీశ్ కుమార్‌ది చీమకు కూడా హాని చేయని మనస్తత్వం అన్నారు. ఒక్క రూపాయి లంచమనే పదమే తన జీవితంలో ఎరగని వ్యక్తి అని కొనియాడారు. తన జీవితంలో ఓ రూపాయి సహాయం చేసాడే తప్ప ఒక రూపాయి తీసుకున్నాడు అని ఏవరి నోటా ఇప్పటి వరకు వినలేదన్నారు. అలాంటి మంచి మనిషిని గెలిపించుకొని మళ్లీ మన హుస్నాబాద్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకొని పోదాం అన్నారు. మొదటి సారి 40 వేల మెజార్టీతో గెలిపించారు. రెండోసారి 70 వేల మెజార్టీతో గెలిపించారు. మూడో సారి లక్ష మెజారిటీతో గెలిపించాలన్నారు. సతీశ్ సభ పెడితే 18 వేల మంది వచ్చారంటే ఆయన గెలుపును ఏవరూ ఆపలేరన్నారు.

## కూరగాయల మార్కెట్ ప్రారంభించిన వైస్ ఎంపిపి, సర్పంచ్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా కూరగాయల మార్కెట్‌ను వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ చిత్తారి గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి బుధవారం ఉప్పరపల్లి గ్రామంలో కూరగాయల మార్కెట్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు , కో ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లింగం గౌడ్, ఏఎంసి డైరెక్టర్ నాగరాజు గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రైలొచ్చేసిందోచ్....

మొదటి పేజీ తరువాయి..

రైలుతో సెల్ఫీలు దిగుతూ రైలు బోగీల్లో కూర్చొని ఆనందం వ్యక్తం చేస్తూ స్వప్నం సాకారం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో సిద్దిపేట కేంద్రంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుండి





ప్రాతినిధ్యం వహించిన నంది ఎల్లయ్య, సర్వే సత్యనారాయణ, రాజయ్యలు గెలిస్తే రైలు తెస్తామంటూ హామీలివ్వడమే కాదు, ఓట్ల కోసం గోడల మీద రాతలూ రాశారు. అయినప్పటికీ రైలు రాక స్వప్నం కోసం సిద్దిపేట జనమంతా చెకోర పక్షుల్లా నిరీక్షించినా ఆశలు అడియాశలే అయ్యాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం పురుడుపోసుకోవడం, సిద్దిపేట ముద్దుబిడ్డే సీఎం కావడం, అతని ఆశయాలు నెరవేర్చే లక్ష్యంతో సిద్దిపేటలో అడుగు పెట్టిన మంత్రి హరీష్‌రావుల కృషితో కేంద్ర ప్రభుత్వం ముందు డిమాండ్‌లు పెట్టడం, రైల్వే కోసం తగిన అనుమతులు తీసుకురావడం, భూ సేకరణ, రాష్ట్ర ప్రభుత్వ వాటాను చెల్లించడంలో ముందుండడంతో వడివడిగా రైల్వే ప్రాజెక్టులు జరిగాయి. ఏది ఏమైనా ఈనెల 15వ తేదీన అధికారికంగా రైలు కూత వినిపించనుండగా ముందస్తు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సంబురంలో మునిగింది సిద్దిపేట.

# అమృతవాటిక నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలి

### బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం సిద్దిపేట పట్టణంలోని 9వ వార్డులో మట్టిని సేకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల సందర్భంగా బీజేపి పార్టీ పిలుపు మేరకు ఇంటింటా మట్టిని సేకరిస్తున్నామన్నారు. సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమృత్ వనంకు చేర్చిన తర్వాత ప్రధాని





మోదీ మొక్కలు నాటుతారన్నారు. దేశవ్యాప్తంగా మేరీ మిట్టీ - మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని, పార్టీ ఆలోచన మేరకు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే విశ్వాసంతో అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. తరతరాలుగా ప్రజల్లో నాటుకుపోయిన వసవాద మన స్తత్వ ఆలోచనలను తొలగించి, అభివృద్ధి చెందిన భారతదేశంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసి భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే నా భూమి నా దేశం కార్యక్రమం వెనుక ప్రధాని మోదీ ప్రధాన ఆలోచన అని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, చెంది సత్యనారాయణ, తొడుపునూరి వెంకటేశం, మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు, అరుణరెడ్డి, రాపల్లి శ్రీనివాస్, యాదవ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, భోగి శ్రీనివాస్, పద్మ, సుగుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి



నంగునూరు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన సంఘటన నంగనూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు , గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అంక్షాపూర్ గ్రామానికి చెందిన పిల్లి పోచయ్య రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద సుమారు రూ. 80 వేల విలువ చేసే ఆవును పశువుల పాకలో ఉంచి ఇంటికి వచ్చాడు. మంగళవారం అర్ధరాత్రి అకాల వర్షం, పిడుగు పడడంతో ఆవు మృతి చెందింది. రోజు మాదిరిగానే పోచయ్య తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లి చూసేసరికి ఆవు మృతి చెందింది. పోచయ్య బోరున విలపిస్తూ ఉండడంతో పరిసర ప్రాంత రైతులు అక్కడికి చేరుకొని పోచయ్యకు ధైర్యం ఇచ్చి ఓదార్చారు. నిరుపేద రైతు అయిన పోచయ్య ఆవు అకాల మృతితో ఆయన కుటుంబం రోడ్డున పడిందని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా నిమ్మ నర్సింహారెడ్డి నియామకం



కొండపాక, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా 'మనం' దినపత్రిక కొండపాక రిపోర్టర్ నిమ్మ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా గోనె రమేష్, ప్రధాన కార్యదర్శిగా దేవి కిరణ్, కోశాధికారిగా జంజీరపు సంజీవ్, గౌరవ సలహాదారుగా చిలుముల వెంకటేశంలను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంకిల్ల కనకారెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, పాలడుగు బాల్‌రెడ్డి తదితరులు ఆపల్గొన్నారు.

## సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని, వీరి విషయంలో మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న దీక్షకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. చాలీ చాలని జీతాలతో ఎప్పటికైనా రెగ్యులర్ అవుతామనే నమ్మకంతో, ఉద్యోగ భద్రత ఉంటుందనే ఆశతో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్ర కల్పించి జీవిత బీమా రూ. 10 లక్షలు, ఆరోగ్య బీమా రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలకిషన్, నవీన్, నాయకులు కరుణాకర్, రాకేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నవీన్, రాజేందర్, రామ్ లక్ష్మణ్‌లు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

### సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి



తొగుట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని కాన్గల్ సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి తెలిపారు. తొగుట మండలంలోని గుడికందుల గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ మల్లయ్యతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజల ఆసుపత్రి ఖర్చులకు ఆసరాగా అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. గ్రామానికి చెందిన తూంకుంట సువర్ణకు రూ. 25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించడం జరిగిందన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వారికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ప్రైవేటు దవాఖానాలకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత బైరెడ్డి, భూపాల్‌రెడ్డి, ఆర్. బైరెడ్డి, ఉప్పరి కమలాకర్, కృష్ణారెడ్డి, యాదవరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, డి. కృష్ణ, యోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌కు సన్మానం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన మిట్టపల్లి గ్రామానికి చెందిన సిద్దరబోయిన శ్రీనివాస్‌ను బుధవారం రంగధాంపల్లిలో సన్మానించారు. ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్‌గా ఎన్నికైన తర్వాత మొదటి సారిగా వచ్చిన శ్రీనివాస్‌ను రంగధాంపల్లిలో ముదిరాజ్ మహాసభ కార్యదర్శి జీకురు వెంకటస్వామి, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నిమ్మ సుధాకర్‌రెడ్డి, సుడా డైరెక్టర్ ముత్యాల కనకయ్య, మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఐలయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ వంగ దుర్గారెడ్డి, నాయకులు నిమ్మ మధుసూదన్‌రెడ్డి, నిమ్మ ప్రతాప్‌ఎరడ్డి, అంజిరెడ్డి, గాడిచర్ల యాదగిరి, తిరుమల్, పుల్లూరు కనకయ్య తదితరులు శాలువాతో సత్కరించి సన్మానించారు.

# క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎస్‌జిఎఫ్ క్రీడలు ఎంతోమంది విద్యార్థులకు ప్రోత్సాహం**


**-మిరుదొడ్డిలో ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రారంభం**

**-ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: విద్యార్థులు క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థి దశ నుండే క్రీడల్లో రాణించినపుడే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమంగా రాణిస్తామన్నారు. పాఠశాల విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు.







మండల స్థాయి క్రీడల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్యను, రాష్ట్ర స్థాయిలో మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఉత్తమ ప్రిన్సిపల్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య, ఎంపిటిసి ఉమారాణి బాలాగౌడ్, ఎంపిపి గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, దుబ్బాక జెడ్పిటిసి రవిందర్‌రెడ్డి, దుబ్బాక పిఎసిఎస్ ఛైర్మన్ కైలాస్, ఎంఈఓ ప్రభుదాస్, ఎస్ఎంసి ఛైర్మన్ నర్సింలు, సర్పంచ్‌లు శ్రీనివాస్, యాదగిరి, బాల్‌నర్సింలు, పాఠశాల హెచ్ఎం జగదీశ్వర్‌తో, తెరాస జిల్లా నాయకులు లింగం, కొండల్‌రెడ్డితోపాటు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో పోషక విలువలు



కొండపాక, సెప్టెంబర్ 13, మనం న్యూస్: చిరుధాన్యాలతో పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారం అందుతుందని కుకునూరుపల్లి సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లులు, గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంగన్‌వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్య, ఎంపిటిసి సభ్యురాలు భూములు గౌడ్, మెడికల్ ఆఫీసర్ జీనా బేగం, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## కారుపై పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండుగులు

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: ఇంటి ముందు నిలిపి ఉంచిన కారుపై గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన కరికె రాజశేఖర్ ప్రతిరోజు మాదిరిగానే తన కారును తన ఇంటి ముందు నిలిపి ఉంచడం జరిగిందన్నారు. గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించడం జరిగిందని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు నమోదు చేసుకొని సంఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేయడం జరుగుతుందని వెల్లడించారు.

## దిష్టిబొమ్మలా అంగన్‌వాడి భవనం



చిన్నకోడూరు, సెప్టెంబర్ 13, మనం న్యూస్: మండల కేంద్రంలోని బిసి కాలనీలో నిర్మాణం చేపట్టిన అంగన్‌వాడి కేంద్ర నిర్మాణ పనులు నిలిచిపోయాయి. పనులు ప్రారంభించి తొమ్మిదేండ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో భవనం దిష్టిబొమ్మలా దర్శనమిస్తుంది. దీంతో అంగన్‌వాడి కేంద్ర భవనం అధ్వానంగా తయారైంది. అంగన్‌వాడి కేంద్రం నిర్మాణానికి తొమ్మిదేళ్ల కిందటే రూ. 5.50 లక్షల నిధులు కేటాయించినా కాంట్రాక్టర్ పనులను సగంలోనే నిలిపివేశాడు. దీంతో అప్పటి నుండి భవన నిర్మాణ పనులకు మోక్షం కలగడం లేదు. ఇప్పటికైనా పనులను పూర్తి చేసి అంగన్‌వాడి భవనాన్ని ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**అద్దె ఇండ్లలో అంగన్‌వాడీ**

మండల కేంద్రంలో అంగన్‌వాడీలకు సొంత భవనాలు లేక అద్దె చెల్లిస్తూ వేరే ఇండ్లలో అంగన్‌వాడి పాఠశాలలను నడిపిస్తున్నారు. భవనం ఉన్నా నిధులు సరిగా మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు మధ్యలోనే వదిలిపెట్టాడని, అంతో ఇంతో వేసిన స్లాబ్ కూడా నాసిరకంగా వేశాడని, దీన్ని పూడ్చివేసి నూతనంగా మరో భవనాన్ని ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అనాథపిల్లలకు నిత్యావసర సరుకులు అందించిన రసూలాబాద్ సర్పంచ్

కొమురవెల్లి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ కూతురు సహిత పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని ముగ్దుమ్‌పూర్ దొంతి గ్రామాలలోని బేతని సంరక్ష ఆశ్రమంలో సుమారు 75 మంది మానసిక అంగవైకల్యం కలిగిన పిల్లలకు పండ్లు, పాలు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాటాల్డుతూ శివ్వంపేట మండలంలోని మద్దూపూర్, దొంతి గ్రామంలోని





బేతని సంరక్షణ ఆశ్రమంలో మానసిక అంగవైకల్యం కలిగిన పిల్లలు ఉన్నారని, వారందరికీ నేడు తన కూతురు జన్మదినం సందర్భంగా పండ్లు, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి వారికి మరింత మంది మానవతా హృదయంతో ముందుకు వచ్చి ఆ పిల్లలకు ఆర్థిక సాయంతోపాటు వారికి తోచిన సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రసూలాబాద్ సర్పంచ్ పిచ్చమడ్ల స్వామి గౌడ్ కుటుంబ సభ్యులతోపాటు స్నేహితులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు చక్రధర్‌గౌడ్ చేయూత



చిన్నకోడూరు, సెప్టెంబర్ 13, మనం న్యూస్: మండల పరిధి చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కుటుంబాలకు నాయకులు చక్రధర్‌గౌడ్ రూ. 25 వేల చెక్కులను అందజేశారు. బూత్ అధ్యక్షులు గైగెని మధు తండ్రి బాలయ్య మృతి చెందగా వారి కుటుంబానికి, కోహెడ నవీన్ తండ్రి ఎల్లయ్య మరణించగా వారి కుటుంబానికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల రవిందర్ యాదవ్, గుండ్ల జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ నికార్సైన హిందువు



**ఆలయాల అభివృద్ధికి కృషి**

**రూ.19 కోట్లతో నిర్మించిన సమీకృత భవనం ప్రారంభం**

**మోడల్‌గా ఏసిపి కార్యాలయ నిర్మాణం**

**త్వరితగతిన పనులను పూర్తి చేయాలి**

**శివాలయం గాలి గోపురం నిర్మాణంకు రూ.50 లక్షలు**

**రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**







హుస్నాబాద్,సెప్టెంబర్ 13,(మనం న్యూస్): హిందువులు అని చెప్పుకునే వారు..వారు చేసే పనులకు సంబంధం లేదని బీజేపీ నాయకుల పై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. మండలంలోని పొట్లపల్లి గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయంను సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. రూ.40 లక్షల నిధులతో ఆలయ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌లతో కలిసి శంకుస్థాపన చేసారు. స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఆనంతరం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో రూ.2.80 కోట్లతో హుస్నాబాద్ ఏసిపి కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. మండలంలోని గాంధీనగర్ వద్ద రూ.19 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ప్రారంభించారు. ఆనంతరం మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ నికార్సైన హిందువు కాబట్టే యాదాద్రిని రూ.1200 కోట్లతో పునర్నిర్మాణం చేసామన్నారు. అలాగే రూ.600 కోట్లతో కొండగట్టు అంజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్చకులకు ఆరు నెలలకొసారి జీతాలు వచ్చేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ అర్చకులకు జీతాలు సరైన సమయంలో అందజేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పది వేల దేవాలయాల్లో దూపాదీప నైవేద్యం కొరుకు రూ.6 వేలను రూ.10 వేలకు పెంచి ఇస్తున్నామని ఆయన స్పష్టం చేసారు. పొట్లపల్లి గ్రామంలో 108 దేవాలయాలు ఉన్నాయనే వాళ్ల అలాంటి గ్రామంలో రూ.40 లక్షలతో రామాలయపు పునరుద్ధరణ పనులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శివాలయం గాలి గోపుర నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను మంజూరీ చేస్తానాని ఆయన హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ అడుగు జాడల్లో ఎమ్మెల్యే సతీశ్ కుమార్ నడుస్తున్నారు కాబట్టే ఈ రోజు ఇంత గొప్ప ఆలయాన్ని పునరుద్ధరించుకునేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ ఏసిపి కార్యాలయాన్ని రూ.2.80 కోట్లతో అధునాతనంగా, అత్యద్భుతంగా నూతన టెక్నాలజీతో 2700 చదరపు అడుగులో సువిశాలంగా గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీస్, ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్సీ నిర్మించడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ ఏసిపి కార్యాలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు మంత్రి సూచించారు. ఒకనాడు తిండి గింజలకు తిప్పలు పడ్డం కానీ నేడు రెండు పంటలు పండిస్తూ దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగామన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక గౌరవెల్లి ప్రాజెక్టు కట్టి నీళ్లు తెచ్చింది కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సిపి శ్వేత, జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్, హుస్నాబాద్ సి.ఐ.కిరణ్, హుస్నాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ తోట మహేశ్, జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి కౌన్సిలర్‌లు గోవిందు రవి, భాగ్యరెడ్డి, వాల సుప్రజ, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులున్నారు.

## విద్యార్థులు మృతి చెందడం బాధాకరం

**డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి**

**రెడ్డి జేఏసి రాష్ట్ర మహిళా కో చైర్మన గాడిపల్లి అరుణారెడ్డి**



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులు గాయపడి మరణించిన సంఘటన చాలా బాధా కరమని రాష్ట్ర రెడ్డి జేఏసి మహిళా కో చైర్మన్ గాడిపల్లి అరుణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజున ఆమె సిద్దిపేటలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను అభ్య సిస్తున్న విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు ఇలా మధ్య లోనే ఆగిపోవడం విచారకరమన్నారు. సిద్దిపేటకు చెందిన ఇందూర్ కళాశాల విద్యార్థులు కరీంనగర్ వెళ్లి పరీక్ష రాసి వస్తుండగా ఘటన జరిగిందని, ఇరువైపులా ఇసుక లారీలు ఆపి ఉంచడం ప్రమాదానికి కారణమైందని ఆరోపించారు. రవాణాశాఖ అధికారులు ఇకనైనా తేరుకొని ఇరువవులా పార్కింగ్ ప్లేస్‌లోనే వాహనాలు ఆపుకునేలా చూడాలని సూచించారు. నిబంధనలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై లారీలు ఆపుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావు చనిపోయిన వారి కుటుంబాలకు, గాయపడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు.

# దేశానికే ఆదర్శంగా రాష్ట్ర సంక్షేమ పథకాలు

**బిఆర్ఎస్ కార్యాలయం ద్వారా ప్రజలకు మరింత చేరువగా**

**పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**






మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మెదక్ ఎంపి, దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని దుబ్బాక నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల నుండి మంచి ఆదరణ లభించడంతో బీజేపి పార్టీ సైతం బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాపీ కొట్టి దేశంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వివిధ పార్టీల నాయకులు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి రవిందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కైలాస్ జిల్లా నాయకులు లింగంతోపాటు, అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

**-రైతులు పామాయిల్ తోటల సాగువైపు మొగ్గు చూపాలి**

**-కాళేశ్వరంతో రైతులకు ఎంతో మేలు**

**-రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు**

నంగునూరు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని, ఎండా కాలంలోనూ కాలువల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దర్గాపల్లి గ్రామంలో వెలమ కమ్యూనిటీ హాల్, గోపాలకృష్ణ యాదవ సంఘం, గొర్రెల షెడ్లు, సిసి రోడ్లు, ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం ద్వారా రైతులకు ఎండాకాలంలోనూ కాలువల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. ప్రజలకు గ్రామాల్లో కూలీలు దొరకక ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్నారన్నారు. అలాగే ఏటా మన దేశానికి ఇండోనేషియా, మలేషియా నుండి లక్ష కోట్ల పామాయిల్‌ను దిగుమతి చేసుకునే వారిమని, రైతులు ఆయిల్‌పామ్ తోటలపై మొగ్గు చూపి ఆయిల్‌పామ్ తోటలు సాగు చేసినట్లయితే అధిక లాభాలు ఆర్జించవచ్చన్నారు. అదేవిధంగా రూ. 300 కోట్లతో నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాకిల్ అరుణవారి కుటుంబం 20 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోట పెంపకం చేపట్టారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి రైతు ఆయిల్‌పామ్ వైపు మొగ్గుచూపాలన్నారు. అదేవిధంగా దర్గాపల్లికి రూ.7 కోట్లతో బ్రిడ్జిని మంజూరు చేయడం జరిగిందని, గ్రామస్తులకు 125 స్ప్రింక్లర్ సెట్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సీనియర్ నాయకులు వేముల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ బాలయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ మహిపాల్‌రెడ్డితోపాటు ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.







## పేద కుటుంబానికి చెక్కు అందించిన బిఆర్ఎస్ నాయకులు

చేర్యాల, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః చేర్యాల పట్టణంలోని బండపల్లి కాలనీకి చెందిన ముస్త్యాల ఐలయ్య తండ్రి మల్లయ్యకు మంజూరైన రూ. 45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని, ఎంతో మంది నిరుపేదలకు కష్టకాలంలో ఆసరాగా నిలుస్తూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చదరపల్లి నర్సింగరావు, గందమాల రవిందర్, కర్రోల్ల శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఏపిజివిబి బ్రాంచ్ మేనేజర్ అనిల్**



దౌల్తాబాద్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః గ్రామాల్లోని ప్రతి ఒక్కరు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిజివిబి బ్యాంకు దౌల్తాబాద్ బ్రాంచ్ మేనేజర్ అనిల్ అన్నారు. మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో బ్యాంకింగ్ సేవల పట్ల వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాజిక్ షో ఏర్పాటు చేసి బ్యాంకింగ్ సేవల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ అనిల్ మాట్లాడుతూ వ్యక్తిగత ప్రమాదభీమా, జీవిత బీమా, పంట రుణాలు, మహిళా సంఘాల రుణ సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, ఎంపిటిసి తిరుపతి, బ్యాంక్ సిబ్బంది అజయ్, ప్రభాకర్‌తోపాటు లక్ష్మి, కవిత, లక్ష్మణ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి మున్సిపల్ అధ్యక్షులుగా సుభాష్‌రెడ్డి

**నియామకపత్రం అందించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, నియోజకవర్గంలో మరోమారు బీజేపి జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున బీజేపి మున్సిపల్ అధ్యక్షులుగా కిష్టమ్మగారి సుభాష్ రెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని బూటకపు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఇటు దేశంలో, అటు రాష్ట్రంలో బీజేపి జెండా ఎగరడం తథ్యమని, ఆ దిశగా కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులకు, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో మరోమారు రఘునందన్‌రావు గెలవడం తథ్యమన్నారు. బీజేపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అందరినీ సమన్వయపరుచుకొని బీజేపి గెలుపుకు కృషి చేస్తానన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి మరోమారు దేశంలో బీజేపి గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, నాయకులు సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్, తొగుట రవిందర్, దూలం వెంకట్ గౌడ్, బాచి, దేవుని ఉపేందర్, కిష్టంగారి రమేష్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**అధికార పార్టీ నాయకులు డివిజన్ సాధన**

## ఉద్యమంలో కలిసి రావాలి

**జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డి**

చేర్యాల, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో స్థానిక అధికార పార్టీ నాయకులు కలిసి రావాలని జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డి కోరారు. బుధవారం రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసి చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేర్యాలను ప్రకటించాని డిమాండ్ చేస్తూ గత కొంత కాలంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతునప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ ప్రాంతంపై సవతితల్లి ప్రేమ చూపుతూ డివిజన్ అంశాన్ని పట్టించుకోకపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇక్కడి ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అంశాన్ని నీరుగారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా సీఎం, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేటి దీక్షకు ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కోతి యాకుబ్, క్రిస్టియన్ పాస్టర్ల సంఘం నాయకులు ఎర్రగుంట్ల ప్రభాకర్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నియోజకవర్గ నాయకులు అందె అశోక్, గద్దల మహేందర్, అవుశర్ల యాదయ్య, బిజ్జ రాము, తడక లింగం, కురార బాలనర్సయ్య, బండి సుదర్శన్, మిట్టపల్లి నారాయణరెడ్డి, పుట్ట రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

**మద్ధతు ప్రకటించిన సిఐటియు, ఏఐటియుసి**




దౌల్తాబాద్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః అంగన్‌వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కార్యకర్తలు చేపడుతున్న నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. అంగన్‌వాడి కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రంగయ్య వారికి మద్ధతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిధిలో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ తర్వాత బెనిఫిట్స్, కార్యకర్తలకు రూ. 10 లక్షలు, ఆయాకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు లక్ష్మి, ఉమర్ సుల్తానా, భాగ్య, మంజుల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

## ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ అభినందనీయం

### -ప్రారంభించిన ఎంఈఓ నర్సవ్వ



దౌల్తాబాద్, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఎంఈఓ నర్సవ్వ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ సమీపంలోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో మండల వ్యాప్తంగా క్రీడా పోటీలను ప్రిన్సిపల్ శోభారాణితో ఎంఈఓ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని, విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులు బాగా రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలుపొందిన వారు పొంగిపోకుండా, ఓడిపోయిన వారు కుంగిపోకుండా ఓటమి నుండి గుణపాఠం నేర్చుకొని తగిన మెలకువలు తెలుసుకొని విజయం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ పోటీలు మండల వ్యాప్తంగా రెండు రోజుల పాటు జరగనుండగా ఇందులో వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ క్రీడలలో విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్ విజేతలుగా అండర్ 17లో ఎంజేపి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి, రన్నరప్‌గా దౌల్తాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. అండర్ 14 వాలీబాల్ విభాగంలో దౌల్తాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి, రన్నరప్‌గా జెడ్పిహెచ్ఎస్ ఇందుప్రియాల్ విద్యార్థులు, అండర్ 17 విభాగం కబడ్డీలో ఎంజిపి విద్యార్థులు రాణించగా, మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఖోఖో అండర్ 17లో ఎంజేపి విద్యార్థులు రాణించగా మోడల్ స్కూల్ విద్యార్థులు గెలిచారు. అదేవిధంగా ఖో ఖోలో ఎంజేపి విద్యార్థులు రాణించగా, రన్నరప్‌గా మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. కాగా నేడు జరగబోయే అండర్ 17, అండర్ 14 క్రీడల్లో బాలికలు ఆడనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేత కనకరాజు, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, పిడి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పిఈటిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మోనిన్ ఇండియా ప్రై.లి. పరిశ్రమకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన



సంగారెడ్డి, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మోనిన్ ఇండియా ప్రైవేట్ లిమిటె పరిశ్రమకు మంత్రి కేటీఆర్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ దేశంలోనే పెట్టుబడులకు అనువైన ప్రదేశం తెలంగాణ రాష్ట్రమన్నారు. మొనిన్ పరిశ్రమకు దేశంలో 8 రాష్ట్రాలు పోటీ పడ్డాయని, చివరికి అనువైన ప్రదేశం తెలంగాణ రాష్ట్రమని, సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల వల్లనే పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మోనిన్ పరిశ్రమ రూ. 300 కోట్ల పెట్టుబడితో 18 నెలల్లో పూర్తి చేస్తారని తెలిపారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 150 మందికి, పరోక్షంగా 300 మందికి ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు.

## రేషన్ దుకాణాల్లో వేలిముద్రలు వేయించుకోవాలి



సంగారెడ్డి, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: రేషన్ కార్డులో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ దుకాణానికి వెళ్లి తమ వేలి ముద్రలు వేయించుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ పంపిణీ తర్వాత కూడా దుకాణాలు తెరిచి ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ అవకాశాన్ని కల్పించినట్లు ఆమె తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తమ వేలిముద్రలను వేయించుకోవాలని సూచించారు.

## దేవాలయ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### -దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు




జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: దేవాలయ భూములను అక్రమిస్తే చర్యలు తప్పవని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు హెచ్చరించారు. బుధవారం జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలోని 166, 167 సర్వే నెంబర్‌లోని తిరుమలేశుని భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ భూములు ఎవరు ఆక్రమించినా సహించేది లేదన్నారు. దేవాలయాలకు కేటాయించిన భూములు దేవాదాయ శాఖ ఆధీనంలోనే ఉంటాయని, వీటిని ఎవరూ ఆక్రమించకూడదని, సాగు పనులు కూడా చేపట్టవద్దన్నారు. దౌలాపూర్‌లోని తిరుమలేశుని దేవాలయానికి 166, 167 సర్వే నెంబర్లలో 15.2 ఎకరాల భూమి ఉందని, ఇప్పటికే దీని హద్దులు బిగించడం జరిగిందన్నారు. ఈ భూమిలో దేవాదాయ శాఖ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి యాదవరెడ్డి, కృష్ణమూర్తి, మధు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కత్తి కార్తీక లక్ష్యం

### టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల శ్రీనివాస్‌రావు

దుబ్బాక, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: దుబ్బాక నియోజకవ ర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేం దుకు పిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీక కృషి చేస్తున్నారని టిపి సిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల శ్రీని వాస్‌రావు అన్నారు. బుధవారం రోజున కత్తికార్తీక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ నాయకులే పనిగట్టుకొని కత్తి కార్తీకను కోవర్టు అని సంభోదించడం సరికాదన్నారు. నాడు రాహుల్‌గాంధీ పిలుపు మేరకు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా నాలుగు వేల కి.మీ.ల పాదయాత్ర ఆమె చేపట్టారని, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన సొంత నిధులతో ఆడబిడ్డల కోసం ఇందిరమ్మ తోబుట్టు పథకాన్ని ప్రవేశపెట్టిన పుట్టిన ఆడబిడ్డకు రూ. 5 వేలు అందించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తున్న కత్తి కార్తీకను పనిగట్టుకొని బద్నాం చేయడం సరికాదన్నారు. పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఆమె పని చేస్తుందన్నారు. అనవసరమైన మాటలు మానుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు జక్క స్వామి, మల్లేశం, రెడ్డబోయిన శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, నర్సయ్య, ఐరేని సాయి గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన గొల్లపల్లి ఎంజేపి బాలుర విద్యార్థులు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో గొల్లపల్లి ఎంజేపిటిబిసి బాలుర పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ, అండర్ 14 కబడ్డీ, అండర్ 17 వాలీబాల్ క్రీడల్లో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని పాఠవాల ప్రిన్సిపల్ శ్రీలత, ఏటిపి అనురాగిని, బిక్షపతి, పిఈటి రవిందర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అదేవిధంగా జగదేవ్‌పూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ 17 విభాగం వాలీబాల్‌లో బాలికలు ప్రథమ స్థానం, బాలురు ద్వితీయ స్థానం, కబడ్డీలో బాలురు ద్వితీయ స్థానంలో నిలవగా, అండర్ 14 విభాగంలో జూనియర్ బాయ్స్ వాలీబాల్ ప్రథమ స్థానం, బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ స్లివరాజ్ తెలిపారు.

## సాయి కుటుంబాన్ని పరామర్శించిన కానిస్టేబుల్ సత్యనారాయణ



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు సాయికుమార్ మృతి పట్ల కానిస్టేబుల్ సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జగదేవ్‌పూర్ మండలంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి బదిలీపై రామన్నపేట వెళ్లినప్పటికీ జగదేవ్‌పూర్‌లో సాయికుమార్‌తో ఉన్న అనుబంధం మర్చిపోలేనిదని కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం సాయి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. తన వద్ద కానిస్టేబుల్ కావాలని చదివిన రోజులు గుర్తు చేసుకొని ఆయన కన్నీరు పెట్టుకున్నారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలన్నారు. సాయిలేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన వెంట నాయకులు కృష, బత్తిని శ్రీనివాస్, పాండవుల ప్రశాంత్, అలీరాజా, భాసకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సాయి మృతి పట్ల ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్‌కు పిడిఎస్‌యు నాయకుల వినతి



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్‌: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ బుధవారం పిడిఎస్‌యు నాయకులు ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి విద్యానాథ్ మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు వెంటనే రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోనే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు పట్టణ అధ్యక్షులు ప్రణయ్‌కుమార్, విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల డిమాండ్‌లు పరిష్కరించాలి

**టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం,**

**పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్**



సిద్దిపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్‌లు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు సిద్దిపేటలో చేపట్టిన దీక్షకు బుధవారం వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల్లో అర్హులైన ఆర్టిజెన్‌లను అర్హతను బట్టి జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్ తదితర పోస్టులు కేటాయించాలన్నారు. రాత్రనక, పగలనక ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నిరంతరం శ్రమించే విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వారి డిమాండ్‌లు నెరవేర్చాలన్నారు. విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈనెల 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన సభకు కాంగ్రెస్ పార్టీ మద్ధతు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికలో అధికారంలోకి రాగానే విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్, సిద్దిపేట మైనార్టీ ఉపాధ్యక్షులు ఫయాజ్,ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ అధ్యక్షులు రాకేష్ పాల్గొన్నార

## అభివృద్ధికి ఆమడ దూరంలో రామచంద్రాపురం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈశ్వర్‌సింగ్**



రామచంద్రాపురం, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః రామచంద్రాపురం పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఈశ్వర్‌సింగ్ అన్నారు. బిఆర్ఎస్ నేతలు రామచంద్రా పురం పట్ల వ్యవహరిస్తున్న కక్షపూరిత విధానం పట్ల ఆయన తీవ్రంగా విమర్శనాస్త్రాలు విసిరారు. బొం దల గడ్డనే బాగుచేయని వా రు పెద్ద మనుషులుగా చెలామణి అవ్వడం విడ్డూరమన్నారు. పటా న్‌చెరు పట్టణం అభివృద్ధిలో దూసు కుపోతుంటే రామచంద్రాపురం నాయకులు చోద్యం చూస్తున్నార న్నారు. ఇద్దరు బిఆర్ఎస్ కార్పోరేటర్లు ఉన్న రామచంద్రాపురం పట్టణంలో గతుకుల రోడ్లు, అస్తవ్యస్థ డ్రైనేజీ వ్యవస్థ మున్సిపల్ ఆఫీ స్ పటాన్‌చెరుకు తరలిపోతే ఇద్దరు కార్పోరేటర్‌లు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించారన్నారు. బొందల గడ్డను కూడా సరిగా అభివృద్ధి చేయనివారు పెద్దమనుషులుగా చెలామణి అవుతున్నారన్నారు. కనీస సదుపాయాలు లేకుండా రామచంద్రపురం బొందలగడ్డ, రామచంద్రా పురం సర్కిల్‌మాత్రం ఎలాంటి అభివృద్ధి లేదని, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు సరైన యూనిఫాం లేదని ఈశ్వర్‌సింగ్ వాపోయారు. రామచంద్రాపురం కంటే చుట్టుపక్కల గ్రామాలు బాగున్నాయని, అభివృద్ధి చెందుతున్నాయని, కానీ కోట్లు ఖర్చు పెడుతున్నా అందరూ రోడ్లనే తవ్వేస్తున్నారన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ నుండి కాట శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపిస్తే రామచంద్రాపురం అభివృద్ధి చేసి చూపిస్తారని ఈశ్వర్‌సింగ్ అన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి


గజ్వేల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః చిన్నకోడూరు మండలం అనంతసాగర్ శివారులో ఆగి ఉన్న ఇసుక లారీని క్వాలిస్ ఢీ కొన్న ప్రమాద స్థలంలోనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు . మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్న విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న గజ్వేల్ మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి గజ్వేల్‌కు చెందిన కర్రె రాజును బుధవారం అతిథి ఆసుపత్రిలో పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి, దుర్గా ప్రసాద్, ఇందూర్ కళాశాల యాజమాన్యం జహంగీర్, ఆసుపత్రి ఎండి. డా. నగేష్ కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మీ త్యాగం వెలకట్టలేనిది

**-భూ నిర్వాసితులకు రూ. 10 కోట్ల చెక్కులు పంపిణీ**

**-మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం మాటలతో పబ్బం గడుపుకునే ప్రభుత్వం కాదని, పని చేసి చూపించే ప్రభుత్వమని, పని చేసే ప్రభుత్వాన్ని దీవించాలని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో అర్హులైన 456 మంది లబ్ధిదారులకు జిఓ 59 కింద ధృవీకరణ పట్టాలను, వయోలా గార్డెన్‌లో రంగనాయక, మల్లన్న సాగర్ కాలువ నిర్మాణంలో భూమిని కోల్పోయిన నంగునూరు, సిద్దిపేట రూరల్ మండలాల్లోని 382 మంది నిర్వాసితులకు రూ.10 కోట్ల చెక్కులను కొండా భూదేవి గార్డెన్‌లో షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ రెయిన్‌బో స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో 70 మంది శిక్షణ పొందిన మహిళలకు ఉచిత కుట్టుమిషన్‌లను, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీతో రెండు కార్లను, క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన అనంతరం మత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని, అన్ని వర్గాల వారు ఆర్థికంగా బలోపేతం అవడానికి అనేక ప్రయోజనాలు కల్పిస్తుందన్నారు. 50 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ, బీజేపి పార్టీ చేయని పనులను రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ ద్వారా మూడు పంటలు పండించి రైతన్న ఆనందంగా జీవిస్తున్నాడన్నారు. పెరిగిన భూ ధరలకు అనుగుణంగా ఎకరాకు



రూ. 8 లక్షల నుండి రూ. 9 లక్షల చెక్కులు అందిస్తున్నామన్నారు. భూ నిర్వాసితుల పక్షాన ఉండి ఎలాంటి ఫీజు తీసుకోకుండా వాదించిన లాయర్ ప్రణవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాది లోపల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఫలితంగా 10 నుండి20 సంవత్సరాలు కొనసాగే కోర్టు కేసు ఆరు నెలల్లోనే విజయం సాధించిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి చెత్తను వేరుచేసి ఇవ్వాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ప్లాస్టిక్‌కు బదులు స్టీల్ పాత్రలు ఉపయోగించాలని కోరారు.

# గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలి**

**మండల స్థాయి క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపి**

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః గ్రామీణ భారతం నుండి నేడు ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు దేశీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించడం గొప్ప విషయమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు గ్రామీణ స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ విద్యార్థులు క్రీడల పట్ల తమ ఆసక్తిని కనబర్చాలన్నారు. దుబ్బాక మండలంలోని ధర్మాజీపేట, దుంపలపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటడం గొప్ప విషయమన్నారు. సరైన మౌలిక వసతులు లేకున్నా క్రీడల పట్ల ఆసక్తి ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చన్నారు. ఒక నిఖిత్ జరీన్, ఎం.ఎస్. ధోని వంటి వారు గ్రామీణ భారతం నుండే వచ్చారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎల్లప్పుడూ చదువుపైనే శ్రద్ధ కాకుండా క్రీడలపై కూడా శ్రద్ధ వహిస్తే శారీరకంగా, మానసికంగా కూడా ధృఢంగా ఉండవచ్చన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు



చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి కల్పించి రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంత క్రీడాకారులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి అస్కరవి, పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, ఏఎంసి ఛైర్‌పర్సన్ చింత జ్యోతి కృష్ణ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమ్మె మరింత ఉధృతం



**-సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలి**

**-సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రాజయ్య**

పటాన్‌చెరు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రాజయ్య అన్నారు. బుధవారం రోజున అంగన్‌వాడి సమ్మె శిభిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. నిర్బంధం విధిస్తే పోరాటం మరింత ఎగిసిపడుతుందని, అంగన్వాడి ఉద్యోగులకు సమస్యలు అనేకంగా ఉన్నాయని, వటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి అంగన్‌వాడీల సమస్యలు తీసుకువెళ్లినా వాటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అందుకే సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. వారికి కనీస వేతనం రూ. 26 వేలు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా రూ. 20 లక్షలు ఇవ్వాలని, ప్రతి సెంటర్‌కు రూ.2 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగులగొట్టిన వారిపై పోలీస్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు. పోలీసులు కేసు నమోదు చేయకపోతే స్టేషన్‌ల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్, అంగన్‌వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణార్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

గజ్వేల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం కులవృత్తులకు పెద్దపీట వేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం రోజున గజ్వేల్ నియోజకవర్గంలోని మత్స్యకార సహకార సంఘాలకు గుర్తింపు కార్డుల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ జలాశయంలో ఏడవ విడత చేపపిల్లల పంపిణీ, రొయ్యపిల్లల పంపిణీలో భాగంగా జలాశయంలోకి కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలతో కలిసి చేప పిల్లలను వదిలారు. అనంతరం గజ్వేల్ సమీకృత కార్యాలయ భవనంలోని మొదటి అందస్తులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, డిఈఈ కార్యాలయాలను ప్రారంభించారు. తదనంతరం గజ్వేల్





నియోజకవర్గంలోని 59 సొసైటీ సంఘాలకు మొత్తం 2283 మంది మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతతోనే అన్నీ సాధించుకోవచ్చని, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. సర్కార్ దవాఖానాకు సరికొత్త హంగులను తీసుకువచ్చి ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడుతున్నారన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజ్, ఫార్మసీ కళాశాలలను తీసుకురావడంతో విద్యార్థులకు వరంగా మారిందన్నారు. ప్రతి కులానికి పెద్దపీట వేస్తూ ఆర్థికంగా బాగుండాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ అనేక పథకాలను తీసుకువచ్చారన్నారు. ఏ రాష్ట్రంలో లేని గుర్తింపు తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు దక్కిందన్నారు. ఇక్కడ తీసుకువచ్చే ప్రతి కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. మిషన్ కాకతీయలో చెరువులను బాగు చేసి ప్రాజెక్టులను నిర్మించి ఉచితంగా పూర్తిగా సబ్సిడీగా చేపలను వదిలే



కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. 2016లో ఉచితంగా చేపల పంపిణీ మొదలుపెట్టినపుడు 3 వేలకు పైగా చెరువులలో చేపలు వదిలితే ఇప్పుడు 24 వేల చెరువులలో చేపలు వదిలామని తెలిపారు. చేప పిల్లలే కాకుండా 60 వేలకు పైగా టివిఎస్ వాహనాలను, వారికి మౌలిక సదుపాయాలు కల్పించి కుటుంబాలు బాగుపడేలా చేసినట్లు తెలిపారు. చేపలు ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు కూడా చెప్పినట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే కావడం మీ అదృష్టమని, 50 సంవత్సరాలు అయినా ఇంతటి అభివృద్ధి సాధ్యం కాదని, అది కేసీఆర్‌తోనే సాధ్యమని, కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వారు ఆర్థికంగా ఎదగడానికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ద్వారా రుణాలు అందించి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కమీషనర తెరాస పార్టీ సీనియర్ నాయకులు జాంగిర్, డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ భ్యులు దేవి రవిందర్, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, ఎంపిపి అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

### ఋతుప్రేమపై అవగాహన కార్యక్రమం

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణ ప్రజలందరూ చాలా అదృష్టవంతులని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మంత్రి హరీష్‌రావు ఋతుప్రేమ కార్యక్రమాన్ని ఇక్కడ మొదలు పెట్టడం అభినందనీయమన్నారు. పట్టణంలోని 14, 42 వార్డులలో నిర్వహించిన ఋతుప్రేమ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ మంజుల, వార్డు కౌన్సిలర్లు కవిత, కాటం శోభ, పర్యావరణ ప్రేమికురాలు డా. శాంతితో కలిసి పాల్గొని ౦ ఉచితంగా ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీ డంప్‌యార్డును సందర్శిస్తే పారిశుద్ధ్య కార్మికుల విలువ తెలుస్తుందన్నారు. ఋతుప్రేమపై వార్తాపత్రికలు, యూ ట్యూబ్‌లలో చూసేదానినని, ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటకు రావడంతో మహిళా అధికారులు పూలమొక్కను, పుష్పగుచ్ఛం బహుమతిగా ఇవ్వలేదని, ఋతుస్రావ కప్పులను బహుమతిగా అందించారని, వాటిని చూసి ఆశ్చర్యానికి గురైనట్లు తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్‌కు బదులు స్టీల్ బ్యాంక్‌లను వాడాలన్నారు. హాజరైన కౌన్సిలర్లు, ఆర్‌పిలు, అంగన్వాడి టీచర్లు వినియోగిస్తున్న ఋతుస్రావ కప్పుల అనుభవాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటం రఘురామ్, ఆలకుంట్ల మహేందర్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలు జిల్లా కేంద్రాల్లోనే ఏర్పాటు చేయాలి

### ఏబివిపి మెదక్ విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు సెమిస్టర్ పరీక్షల కోసం కరీంనగర్ వెళ్లి పరీక్ష రాసి వస్తుండగా యాక్సిడెంట్ అయి చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఉపాధి కల్పించాలని ఏబివిపి మెదక్ విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కళాశాల ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సిద్దిపేట జిలా ఎడ్యుకేషన్ హబ్ అని గొప్పలు చెప్పుకునే మంత్రి హరీష్‌రావు జిల్లాలో కనీసం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కూడా ఏర్పాటు చేయలేదన్నారు. యూనివర్సిటీ , సెల్ఫ్ సెంటర్లను ఎత్తివేయడం వల్ల విద్యార్థులు వంద కి.మీ.లు ప్రయాణం చేసి పరీక్షలు రాయవలసి వస్తుందన్నారు. వెంటనే జిల్లా కేంద్రంలోనే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, పవన్, అక్షయ్, వసంత్, మారుతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు

సిద్దిపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి 21వ తేదీ ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిపి శ్వేత తెలిపారు. ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలు చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మంత్రి హరీష్‌రావు పరామర్శ



సిద్దిపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః మిట్టపల్లి గ్రామ సర్పంచ్ అత్తమ్మ వంగ లింగవ్వ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బుధవారం వారి కుటుంబాన్ని మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

## టెట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### పటిష్టమైన బందోబస్తు: పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్ రాత పరీక్ష జిల్లాలో 34 పరీక్ష కేంద్రాల వద్ద నిర్వహించనుండగా పరీక్ష కేంద్రాల వద్ద సిఆర్‌పిసి 144 సెక్షన్ విధించడం జరిగిందని సిపి శ్వేత తెలిపారు.శుక్రవారం జరిగే పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్ని జిరాక్స్ సెంటర్లు, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం నుండి 500 మీటర్ల వరకు ప్రజలు ఎక్కడా గుమిగూడవద్దని, కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు.

## రైతు రుణమాఫీపై నోడల్ అధికారులను నియమించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్దిపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః రైతు రుణమాఫీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి బ్యాంకుకు ఒక నోడల్ అధికారిని నియమించాలని ఎల్‌డియం సత్యజిత్‌కు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. బుధవారం వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించి రైతు రుణమాఫీ 2018పై సమీక్ష నిర్వహించా రు. 413.91 కోట్లు జమ అయినట్లు , కొన్ని ఖాతాలు క్లోజ్ అవడం వల్ల మిగతావి జమ కాలేదని బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు మాఫీ జాబితాను గ్రామాల వారీగా సరిచేసి డబ్బులు జమకాని రైతు రుణఖాతాలోంచి సేవింగ్ ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని తెలిపారు. రూ. 1 లక్ష , ఆపైన ఉన్న రుణమాఫీ రైతుల ప్రక్రియ ప్రారంభించాలన్నారు. స్ట్రీట్ వెండర్స్ రుణాల గురించి బ్యాంకర్లతో చర్చించి ఆంక్షలు మెరుగుపరిచినందుకు బ్యాంకర్లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఏఓలు తదితరులు పాల్గొన్నారు.